



# కరపత్రం

SINCE 2014

గురువారం ఏప్రిల్ 24 2025 | సంపుటి :0 | సంచిక :192 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


# హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డి పిటిషన్

- ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత విజయవాడలో మీడియాతో మాట్లాడారు.
- తెదేపా హయాంలో ఎవరూ ఇబ్బంది పడలేదని, అధికారులు సురక్షితంగా పనిచేశారని తెలిపారు.
- వైకాపా అధికారంలో ఉన్న సమయంలో తప్పుడు పనులు చేసిన అధికారులే ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.
- ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్ నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు.
- తెదేపా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తమపై అనేక కేసులు నమోదైనప్పటికీ, అధికారులపై ఒత్తిడి తేవలేదని చెప్పారు.




**హైదరాబాద్:**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసు కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. గతేడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై భాజపా నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావా వేశారు. భాజపాకు పరువు నష్టం కలిగేలా రేవంత్ రెడ్డి మాట్లాడారంటూ ఫిర్యాదు చేశారు. కాసం పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు.. విచారణలో భాగంగా సాక్షుల వాంగ్మూలం నమోదు చేసింది.

భాజపా మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో చెప్పారని కాసం తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రసంగం ఆడియో, వీడియో క్లిప్పింగ్‌లను సైతం కాసం కోర్టుకు సమర్పించారు. దీంతో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ చేపట్టవద్దని, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అలాగే, కోర్టు హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

## హైడ్రా లోగో మారింది.. కొత్త లోగో ఇదే..!




2లో

## జనరల్ మజ్దూర్‌లు ఇక జనరల్ అసిస్టెంట్లు.. కీలక ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి యాజమాన్యం



2లో

## తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్ లా మారింది: కేటీఆర్




రెండున్నర దశాబ్దాల కాలంలో తెలుగు రాష్ట్రాల్లో రెండే పార్టీలు మాత్రమే నిలదొక్కుకున్నాయని ... అందులో ఒకటి బీఆర్ఎస్ పార్టీ అని కేటీఆర్ అన్నారు. భారతదేశంలో ఎన్నో పార్టీలు పుట్టి.. మాయమమయ్యాయన్నారు. తెలంగాణ భవన్ ఇప్పుడు జనతా గ్యారేజ్ లాగా మారిందని ఆయన తెలిపారు. బాధితులుకు కేవలం గులాబీ జండా మాత్రమే అండగా ఉంటుందని... వరంగల్ గడ్డపై బీఆర్ఎస్ సభలు చరిత్ర సృష్టించాయన్నారు. 40 వేల వాహనాలకు పార్కింగ్ తోపాటు.. 10 లక్షల వాటర్ బాటిల్స్.. 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు సిద్ధం చేశామన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ లో కరెంట్ మీద నమ్మకం లేకనే.. సభ కోసం 200 జనరేటర్లు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. పేజి 2లో

## ఆదిలాబాద్ జిల్లా: ఘోర అగ్ని ప్రమాదం..రూ. పది లక్షల ఆస్తినష్టం



ఆదిలాబాద్? జిల్లాలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. తాంసి మండలం కప్పర్లలో ఓ పశు వుల కొట్టం దగ్ధమైంది. పశువుల కొట్టంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో కాలి బూడిద అయింది. దీని పక్కనే రెండు మాక్సక్ష వాహనాలుండగా వాటికి నిప్పంటుకొని కాలి బూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో 10 లక్షల ఆస్తి నష్టం జరిగింది. స్థానికులు మంటలార్పారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు బాధితులు కోరుతున్నారు.

# బాధిత కుటుంబాలకు ఓదార్పు

## అండగా ఉంటామన్న అమిత్ షా



పహల్గామ్ బాధిత కుటుంబాలతో శ్రీనగర్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా భేటీ అయ్యారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అంతకముందు పహల్గామ్ మృతుల భౌతికకాయాలకు అమిత్ షా నివాళులర్పించారు. అమిత్ షా.. పహల్గామ్ సంఘటనాస్థలిలో పర్యటించారు. అమిత్ షా వెంట జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఉన్నారు. ఇక భద్రతా దళాలు ఆ ప్రాంతాలను తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. అంతేకాకుండా ఉగ్రవాదుల కోసం జల్లెడ పడుతున్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో దాదాపు 8-10 మంది ఉగ్రవాదులు పాల్గొన్నట్లుగా గుర్తించారు. వీరిలో 5-7 మంది ఉగ్రవాదులు పాకిస్తాన్‌కు చెందినవారని అనుమానిస్తున్నట్లు- సమాచారం. దాడి చేసింది తామేనని ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీ-ఆర్ఎఫ్) ప్రకటించింది. ఈ ఉగ్రవాదులంతా కేవలం పురుషులను మాత్రమే టార్గెట్ చేసుకున్నారు. మహిళలు, పిల్లల్ని ఏమి చేయలేదు. వారి జోలికి కూడా రాలేదు. ఒకవేళ అడ్డొచ్చినా.. ఏమీ చేయలేదు. పేజి 2లో

# ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్.. ఆరుగురు విద్యార్థులు ఆత్మహత్య

హైదరాబాద్ : తెలంగాణ ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు నిన్న విడుదలైన సంగతి తెలిసిందే. ఈ ఫలితాల్లో ఫెయిలైన విద్యార్థులు క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకుంటున్నారు. తీవ్ర మనస్తాపానికి గురై ఇప్పటి వరకు ఆరుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకుని, వారి కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపారు. మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేటలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థినికి తక్కువ మార్కులు వచ్చాయని మనస్తాపంతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆ విద్యార్థిని అశ్వితగా గుర్తించారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బస్వాపురం గ్రామానికి చెందిన ఓ విద్యార్థి స్థానిక ప్రైవేటు కళాశాలలో ఇంటర్ (ఎంపీసీ) ప్రథమ సంవత్సరం చదివాడు. పరీక్షలో ఫెయిల్ కావడంతో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. పేజి 2లో



## కాశ్మీర్ వివాదాన్ని అంతర్జాతీయం చేసే కుట్ర



2లో

## ఉగ్రమూకలు సైనికి దుస్తుల్లో వచ్చి కాల్పులు

- సైన్యాన్ని చూసి వణికిపోయిన బాధితులు
- పోల్చుకోలేక వదిలిపెట్టమని ప్రాధేయపడిన ఇల్లాలు
- బాధితులకు అండగా ఉంటామన్న హోంమంత్రి



2లో

## ఉగ్రదాడిలో నేవీ అధికారి మృతి.. కలచివేస్తోన్న నవవధువు కన్నీటి వీడ్కోలు



నిండు నూరేళ్ల జీవితాన్ని పంచుకోవాలని.. కోటి ఆశలతో అత్తవారింట్లో అడుగుపెట్టిన నవ వధువుకు ఉగ్రదాడి తీరని శోకాన్ని మిగిల్చింది. పెళ్లై వారం కూడా గడవక ముందే.. తన కళ్ల ముందే జీవచ్ఛవంలా మారిన భర్తను చూసి హతాశురాలైంది. ఎవరిని నిందించినా తన జీవితం తనకు తిరిగిరాదని.. భర్తకు తుది వీడ్కోలు పలుకుతూ ఆమె రోదించిన తీరు ప్రతి ఒక్కరినీ కలిచివేస్తోంది. ఇంతటి విషాదంలోనూ ఎంతో గర్వంగా సెల్యూట్ చేస్తూ తన భర్తను సాగనంపుతున్న తీరు మెలిపెడుతోంది.హరియాణాకు చెందిన 26 ఏళ్ల లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. అతడి మృతదేహాన్ని నేటి ఉదయం దిల్లీకి తరలించారు. వినయ్‌కు ప్రభుత్వ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. భర్త మృతదేహం వద్ద రోదిస్తున్న ఆమెను చూస్తూ అక్కడున్న వారంతా కన్నీరు మున్నీరుగా విలపించారు. పుట్టెడు దుఃఖంలోనూ భర్త మరణం పట్ల గర్వపడుతూ సాగనంపారామె. “ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. అతడి వల్లే మేమింకా ప్రాణాలతో ఉన్నాం. నా భర్త మరణం పట్ల నేనెంతో గర్వపడుతున్నా” అని వినయ్ నర్వాల్ భార్య అన్నారు.

**వీసాలు రిజెక్ట్ కావడంతో..**

ఈ సంఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కాగా.. నర్వాల్ రెండేళ్ల క్రితమే నౌకాదళంలో చేరారు. కేరళలోని కోచిలో విధులు నిర్వహిస్తున్న ఆయన ఇటీవల వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఏప్రిల్ 16న వివాహమవగా.. 19న విందు నిర్వహించారు. అనంతరం భార్యను తీసుకొని జమ్మూకశ్మీర్‌కు హనీమూన్‌కు వెళ్లారు. తొలుత హనీమూన్ కోసం యూరప్ వెళ్లాలని నిర్ణయించుకున్న ఈ నవ జంట.. తమ వీసాలు రిజెక్ట్ కావడంతో జమ్మూకశ్మీర్‌కు వచ్చింది.

ఈ క్రమంలోనే మంగళవారం పహల్గాంలో సైనిక దుస్తువుల్లో వచ్చిన ఉగ్రవాదులు పురుషులే లక్ష్యంగా కాల్పులు జరిపారు. అమాయకుల ప్రాణాలు తీసి వారి ఉసురు పోసుకున్నారు. ఈ దాడుల్లో 28 మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మరికొందరు ప్రాణాలతో తప్పించుకున్నారు. ఈ మారణహోమాన్ని ప్రత్యక్షంగా చూసిన మృతుల కుటుంబాల బాధ వర్ణనాతీతం. అసలైన సైనికులను చూసినా భయంతో వణికిపోతున్నారు.

## ఉగ్ర రక్కసిపై గళమెత్తిన కశ్మీర్.. ఆరేళ్లలో తొలిసారి బంద్!



ఉగ్ర రక్కసికి జమ్మూ కశ్మీర్ మరోసారి ఉలిక్కిపడింది. పహల్గాంలో చోటుచేసుకున్న ఉగ్రదాడితో స్థానికుల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. దీంతో శ్రీనగర్ సహా స్థానికంగా అనేక ప్రాంతాల్లో స్వచ్ఛందంగా బంద్ పాటించారు. వీధుల్లోకి వచ్చి నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ మాట్లాడుతూ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పారు. తాజా ఘటనతో కశ్మీరీలు సిగ్గుతో తల దించుకుంటున్నారని అన్నారు. అటు నేషనల్ కాన్ఫరెన్స్ కూడా లాల్‌చౌక్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టింది.

**ఆరేళ్లలో తొలిసారి..**

రాజకీయ పార్టీలు సహా అన్ని వర్గాల ప్రజలు ఉగ్ర చర్యలను ఖండిస్తూ నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలో శ్రీనగర్ సహా అనేక చోట్ల బంద్ పాటించారు. కశ్మీర్ ఆర్థిక వ్యవస్థ మూలాలను దెబ్బతీశారని ఉగ్రవాదులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, ఇటీవలి కాలంలో దుకాణాలు మూతపడటం ఇదే తొలిసారి. ఆగస్టు 2019కు ముందు ఇక్కడ ఇటువంటివి సర్వసాధారణం కాగా.. ఆర్టికల్ 370 రద్దు తర్వాత, గత ఆరేళ్లలో కశ్మీర్‌లో బంద్ పాటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

“ఇటువంటివి మళ్లీ పునరావృతం కాకూడదు. కశ్మీర్ పేరుతో, ఏదైనా వర్గం పేరుతో ఇలాంటివి మరోసారి జరగకూడదు. అమాయకుల ప్రాణాలు తీయడం అంటే మొత్తం మానవాళినే చంపడంతో సమానం” అని హాజీ బాషిర్ అహ్మద్ అనే శ్రీనగర్ వాసి మీడియాతో పేర్కొన్నాడు. వీలైనంత త్వరగా ఉగ్రవాద మూలాలను పెకిలివేసేలా చర్యలు చేపట్టాలని స్థానిక పండ్ల వ్యాపారి జీఎం బాండే పేర్కొన్నాడు. కశ్మీరీ ప్రజలు ఉగ్రవాదానికి ఎప్పుడూ వ్యతిరేకమేనన్నాడు. అయితే, కశ్మీరీ సమాజాన్ని కించపరచడం, స్థానిక ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేందుకు కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. ఉగ్రవాద నిర్మూలనకు ప్రభుత్వం ఏం చర్య తీసుకున్నా తాము మద్దతు ఇస్తామన్నారు.

**ప్రపంచానికి సందేశం చాటేందుకే..**

ఉత్తర కశ్మీర్‌లోని కుప్వారా జిల్లా హంద్వారాలో నిరసనలు చేపట్టారు. ఉగ్ర చర్యకు వ్యతిరేకంగా దక్షిణ కశ్మీర్‌లోనూ నిరసనలు వెల్లువెత్తాయి. 2016లో హిజ్‌బుల్ ముజాహిదీన్ ఉగ్రవాది బుర్హాన్ వానీ హతమైన తర్వాత ఇదే విధంగా స్థానికులు వీధుల్లోకి వచ్చారు. కశ్మీరీలు ఉగ్రవాదంతో లేరనే సందేశాన్ని ప్రపంచానికి చాటేందుకే ఈ నిరసనలు చేస్తున్నామని, పర్యటకులపై దాడిని ఖండిస్తున్నామని స్థానిక సామాజిక కార్యకర్త తౌసీఫ్ అహ్మద్ పేర్కొన్నారు.

దాడికి పాల్పడినవారు జమ్మూ కశ్మీర్ ప్రజల మేలు కోరే వారు కాదని నేషనల్ కాన్ఫరెన్స్ నేత, శ్రీనగర్ ఎంపీ అగా సయ్యద్ రుహుల్లా మెహ్‌దీ పేర్కొన్నారు. నిందితులను త్వరలోనే పట్టుకొని చట్టం ముందు నిలబెడుతామన్నారు.

రాంబన్ జిల్లాలోనూ నిరసనలు జరిగాయి. ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనలతో విలవిలలాడుతున్నప్పటికీ.. ఉగ్రదాడికి నిరసనగా బంద్ పాటించి శాంతియుతంగా నిరసనలు చేపట్టారు.

## ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్.. ఆరుగురు విద్యార్థులు ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ మోతీనగర్ సమీపంలోని అవంతినగర్‌కు చెందిన విద్యార్థి బల్కంపేటలోని ఓ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్నాడు. పరీక్షలో ఫెయిల్ కావడంతో ఆవేదనకు గురై.. సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నాగోలు తట్టిఅన్నారం వైఎస్ఆర్ కాలనీకి చెందిన విద్యార్థిని ఇంటర్ బైపీసీ మొదటి సంవత్సరం పరీక్షలు రాసింది. ఒక సబ్జెక్టులో ఉత్తీర్ణత సాధించలేకపోవడంతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది.

బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 2లోని ఇందిరా నగర్‌లో నివాసం ఉంటున్న సుమతి, రామకృష్ణల కూతురు నిష్ఠ స్థానిక అభ్యాస జూనియర్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నది. నిష్ఠ కెమిస్ట్రీలో ఫెయిల్ కావడంతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మేడ్చల్ మండలం గుండ్లపోచంపల్లికి చెందిన విద్యార్థిని ఓ కార్పొరేట్ కళాశాలలో ఇంటర్ చదివింది. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో తాను అనుకున్న స్థాయిలో మార్కులు రాలేదని ఆత్మహత్యకు పాల్పడింది.

## కాశ్మీర్ వివాదాన్ని అంతర్జాతీయం చేసే కుట్ర

మొదటిపేజీ తరువాయి

**వాన్స్ పర్యటనలో ఉండగా ఉగ్రదాడి**

**క్లింటన్ పర్యటన సమయంలోనూ ఇదే తరహా ఘటన**

జమ్మూ కాశ్మీర్ వివాదాన్ని అంతర్జాతీయ స్థాయిలో తెలియజేసేందుకే విదేశీ అతిథుల భారత పర్యటనలో ఉండగానే ఉగ్రవాదులు దాడులు చేస్తున్నారనే అనుమానాలు బలపడుతున్నాయి. అయితే, ప్రధాని మోడీ విదేశీ పర్యటనలో ఉండటం.. అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ భారత్‌లో పర్యటన కొనసాగుతున్న సమయంలో పహల్గాం దాడి జరగడం గమనార్హం.

అయితే, ఇలాంటి ఘటన సుమారు పాతికేళ్ల క్రితం జరిగింది. అంటే, 20 మార్చి 2000వ సంవత్సరంలో అనంత్‌నాగ్ జిల్లాలో ఛత్తీసింగ్‌పొరలో ఉగ్రవాదులు సుమారు 36 మందిని చంపేశారు. నాడు సిక్కు కమ్యూనిటీలోని వారే ఉగ్రవాదులకు టార్గెట్ అయ్యారు. వాస్తవానికి అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ న్యూ ఢిల్లీ పర్యటనలో ఉండగా.. అప్పుడు జమ్మూకశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయం చేయాలనే లక్ష్యంతోనే పాకిస్థాన్ ఈ దాడికి పాల్పడినట్లు- అందరు భావించారు. కాగా, నాడు ఉగ్రమూకలు భారీ తుపాకులు, రెండు సైనిక వాహనాల్లో ఛత్తీసింగ్‌పొర గ్రామంలోకి చొరబడి.. ఇంటింటికీ తిరిగి తమను సైనిక సిబ్బందిగా చెప్పుకొని.. తనిఖీల నిమిత్తం పురుషులు అందరు బయటకు రావాలని ఆదేశాలు జారీ చేశారు.. ఆ తర్వాత వారందరినీ గురుద్వారా దగ్గర ఉంచి కాల్చి చంపేశారు. దీంతో భారత సైన్యమే ఆ పని చేసిందన్నట్లు- అక్కడిని వారిని ఈ ఉగ్రవాదులు నమ్మించేలా నినాదాలు కూడా చేశారు. కానీ, చివరికి దర్యాప్తు సంస్థలు పాక్ ఉగ్రవాదుల హస్తం ఉన్నట్లు తేల్చాయి. కాగా, ఇప్పుడు.. పహల్గాంలో ఉగ్ర దాడికి.. గతంలో జరిగిన ఛత్తీసింగ్‌పొర నరమేధానికి చాలా దగ్గరి సంబంధాలు ఉన్నట్లు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం భారత్‌లో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కుటు-ంబంతో కలిసి పర్యటిస్తున్నారు. మరోవైపు భారత ప్రధాని మోడీ సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లారు. ఇదే సరైన సమయంగా భావించిన ఉగ్రవాదులు ఇండియన్ ఆర్మీ దుస్తుల్లో వెళ్లి పహల్గామ్‌కు వచ్చిన పర్యటకుల మతంతో పాటు ఐడీలను పరిశీలించి మరీ దాడి చేశారు. హిందువులనే టార్గెట్ గా చేసుకుని చంపేయడం గమనార్హం.

## ఉగ్రమూకలు సైనికి దుస్తుల్లో వచ్చి కాల్పులు

మొదటిపేజీ తరువాయి



జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం సమీప బైసరన్ లోయలో సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడులు చేయడంతో 28 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రూరమైన దాడిలో బయటపడిన బాధితులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. ఉగ్రదాడి సమాచారం అందుకున్న సైనికులు ఘటనా స్థలానికి వెళ్లి.. వారిని రక్షించడానికి ప్రయత్నిస్తుండగా అక్కడ ఉన్న పర్యటకులు.. వారు కూడా ఉగ్రవాదులే అనుకొని భయంతో వణికి పోయారు. సైనికుల దుస్తుల్లో రావడం వల్ల పర్యాటకులు ముందుగా ప్రమాదాన్ని గుర్తించలేదు. అందుకే సాయం చేయడానికి వచ్చిన అసలు భారత సైపనికులను చూసి కూడా వణికిపోయారు. ఉగ్రవాదులు మళ్లీ ఆర్మీ దుస్తుల్లో తమపై దాడి చేయడానికి వచ్చారేమో అనుకొని సైనికులను చూసిన ఓ మహిళ తన చిన్నారిని ఏమీ చేయొద్దని బోరున విలపిస్తూ.. చేతులు జోడించి వారిని వేడుకుంది. ఇతర పర్యటకులు కూడా భయంతో తమ పిల్లలను దాచడానికి ప్రయత్నించారు. ఓ సైనికుడు వారికి ధైర్యం చెప్తూ.. తాము భారత ఆర్మీ నుంచి.. మిమ్మల్ని రక్షించడానికే ఇక్కడికి వచ్చామని భరోసా ఇచ్చారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఉగ్రవాద దాడిలో తన భర్త మరణాన్ని చూసి షాక్‌కు గురైన ఆ మహిళ అందులో నుంచి బయటకు రాలేకపోతున్నారని.. ఆ బాధలో రోదిస్తూనే ఉన్నారని భద్రతా బలగాలు పేర్కొన్నాయి. కశ్మీర్‌లో పౌరులపై జరిగిన అత్యంత దారుణమైన ఉగ్రదాడుల్లో ఇది ఒకటి. పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత 'లష్కరే తయ్యిబా' అనుబంధ విభాగం 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' ఈ మారణహోమానికి తెగబడినట్లు ప్రకటించుకుంది. సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని తెలుస్తోంది. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఈ దారుణం చోటుచేసుకుంది. దుండగులు అతి సమీపం నుంచి తుపాకులు ఎక్కుపెట్టి తూటాల వర్షం కురిపించారు. మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడి చేశారు. 28 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. కాల్పుల శబ్దం విని అప్రమత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టాయి. ప్రధాని మోదీ సూచన మేరకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మంగళవారం రాత్రి శ్రీనగర్‌కు చేరుకున్నారు. మృతుల్లో ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

## బాధిత కుటుంబాలకు ఓదార్పు



మొదటిపేజీ తరువాయి

ఇక ముస్లిమా కాదా అని వివరాలు అడిగి తెలుసుకున్నాకే కాల్చారు. ఐడీ కార్డులో పేరు చూసి మరీ కాల్చేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. పర్యాటక కేంద్రమైన పహల్గామ్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన కాల్పుల్లో ఇద్దరు విదేశీయులు సహా 28 మంది మరణించారు. యూఏఈ, నేపాల్‌కు చెందిన ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఇక ఈ ఉగ్ర దాడిని ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. భారత్‌కు అండగా ఉంటామని అమెరికా, రష్యా, ఇజ్రాయెల్ ప్రకటించాయి. ఇక సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ.. ఉగ్ర దాడి వార్త తెలుసుకున్న వెంటనే హుటాహుటినా భారత్‌కు బయల్దేరి వచ్చేశారు. బుధవారం అత్యవసర కేబినెట్ సమావేశానికి పిలుపునిచ్చారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు.

## తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్ లా మారింది: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

ప్రభబండ్లతో సభకు బయలు దేరినవారు ఉద్యమ స్ఫూర్తిని చాటుతున్నారంటూ.. రెండు వేల మంది వాలంటీర్లు సిద్ధంగా ఉన్నారన్నారు. BRS చరిత్రలో ఇదొక అతిపెద్ద సభగా నిలువబోతుందంటూ.. KCR ను చూడాలి.. ప్రసంగం వినాలని జనం తాపత్రయం తో ఉన్నారని కేటీఆర్ అన్నారు.

ఏప్రిల్ 27 వ తేది సాయంత్రం 4.30 నిమిషాలకు కేసిఆర్ సభా ప్రాంగణానికి చేరుకుంటారని.. 5.30 నిమిషాలకు ఆయన ప్రసంగం ఉంటుందని తెలిపారు. అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహకరించాలన్నారు. కొంతమంది బీఆర్ఎస్ సభకు మరకలు అంటించడం కోసం కొందరు చిల్లర ప్రయత్నాలు చేస్తున్నారు అలాంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కౌశిక్ రెడ్డి పై కేసు కూడా అలాంటి ప్రయత్నమేనని కేటీఆర్ అన్నారు.

## హైడ్రా లోగో మారింది.. కొత్త లోగో ఇదే..!

మొదటిపేజీ తరువాయి

హైడ్రా లోగో మారింది. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజన్సీ లోగోను తెలంగాణ ప్రభుత్వం మార్చింది. వాటర్ వర్క్స్ సూచించేలా కొత్త లోగోను రూపొందించారు. గతంలో గ్రాన్డియర్ లుక్ లో పాత లోగోఉంది. హైడ్రకార్యాలయం.. వాహనాలు, సిబ్బంది యూనిఫాంపై కొత్త లోగో ఉంటుందని హైడ్రా అధికారులు తెలిపారు. హెచ్ అక్షరంపై నీటి బొట్టుతో హైడ్రా లోగో రూపకల్పనచేశారు.

ప్రస్తుతం ఈ కొత్త లోగోనే హైడ్రా తన అధికారిక ఎక్స్ (ట్విట్టర్) అకౌంట్ హ్యాండిల్ కు డీపీగా ఉపయోగించింది. హైదరాబాద్ నగరంలోని ప్రజలను విపత్తుల నుంచి రక్షించందుకు, ప్రభుత్వ ఆస్తుల రక్షణ, నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్ర సంస్థగా హైడ్రా వ్యవస్థను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

## జనరల్ మజ్దూర్‌లు ఇక జనరల్ అసిస్టెంట్లు.. కీలక ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి యాజమాన్యం



మొదటిపేజీ తరువాయి

సింగరేణి సంస్థలోని కేటగిరి-1లో పనిచేస్తున్న జనరల్ మజ్దూర్లను ఇకపై జనరల్ అసిస్టెంట్‌గా గుర్తించాలని యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు గురువారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల జరిగిన జాతీయ స్థాయి వేజ్ బోర్డు ఒప్పందం మేరకే ఈ పేరు మార్చాలని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరాం ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ సర్క్యులర్ జారీ చేశారు. ఈ ఉత్తర్వులపై సింగరేణిలోని 14 వేల మంది జనరల్ మజ్దూర్లతో పాటు కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఇప్పటివరకు సింగరేణి సంస్థలోని కేటగిరీ-1లో పనిచేసే వారిని జనరల్ మజ్దూర్ అని పిలవడం అలవాటుగా వస్తుంది. మజ్దూర్ అంటే హిందీలో కార్మికుడు, కూలీ అని అర్థం. సింగరేణి సంస్థలోనే కాకుండా కోల్ ఇండియాలో కూడా కింది స్థాయి ఉద్యోగులను ఇదే పేరుతో పిలుస్తూ వస్తున్నారు. బొగ్గు తవ్వకం తొలి రోజుల్లో గుత్తేదారులే యజమానులుగా ఉంటుండేవారు. బొగ్గు తవ్వడం కోసం పల్లె ప్రాంతం నుంచి కూలీ(మజ్దూర్)లను తీసుకొని వస్తుండేవారు. కాలక్రమంలో బొగ్గు గనులు జాతీయీకరణ జరిగిన తర్వాత ఈ మజ్దూర్‌లను అన్ని రకాల శారీరక శ్రమకు సంబంధించిన పనులకు వినియోగిస్తుండేవారు. అందుకే వీరిని జనరల్ మజ్దూర్‌లుగా గుర్తించారు.గతంలో కేవలం నిరక్షరాస్యులు మాత్రమే జనరల్ జనరల్ మజ్దూర్లుగా పనిచేస్తుండేవారు. కానీ నేడు కారుణ్య నియామకాల్లో భాగంగా ఉన్నత చదువులు చదివిన వారు కూడా తొలుత బదిలీ వర్కర్లుగా ఎంపికై ఏడాది తర్వాత జనరల్ మజ్దూర్లుగా గుర్తించబడుతున్నారు. బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో జనరల్ మజ్దూర్లు కూడా కీలకంగా ఉంటున్నందువల్ల, వీరి వృత్తికి కూడా సముచిత గౌరవం ఇవ్వాలన్న ఉద్దేశంతో జనరల్ మజ్దూర్ అనే పేరును తొలగించి జనరల్ అసిస్టెంట్‌గా మార్పు చేశారు. ఈ మార్పును వెంటనే అమలు చేసిన సీఎండీ బలరామ్‌కు కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎర్దండి గంగామాత ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

**– శ్రీ మల్లికార్జున గంగామాత ఆలయ కమిటీ చైర్మన్ గా రాజ్ కుమార్**
**– గోదావరి నది తీరంలో ప్రమాణస్వీకారం చేసిన పాలకవర్గం**

**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి దేవాదాయ శాఖ నిర్వహణలో ఉన్న శ్రీ మల్లికార్జున గంగామాత ఆలయ కమిటీ చైర్మన్ గా నాచుపల్లి రాజ్ కుమార్ చైర్మన్ గా నియామకమయ్యారు.బుధవారం ఎండోమెంట్ అధికారి విక్రమ్ సమక్షంలో పాలకవర్గం నాచుపల్లి రాజ్ కుమార్ చైర్మన్ గా, సభ్యులుగా గన్నారపు భాగ్యలక్ష్మి , గుజ్జుల శ్రీనివాస్ , చిరుకూరి నడిపి రాజన్న , సేర గంగాధర్ ల ప్రమాణ స్వీకారం జరిగింది. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ గా నియమితులైన నాచుపల్లి రాజ్ కుమార్ మాట్లాడుతూ ఈ నియామక అవకాశాన్ని కల్పించిన జువ్వాడి నర్సింగ్ రావు, జువ్వాడి కృష్ణారావు, మాజీ సర్పంచ్ నర్సక్క, మండల కాంగ్రెస్ నాయకులకు మరియు గ్రామ ప్రజలకు కాంగ్రెస్ కుటుంబ సభ్యుల కు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఆలయ అభివృద్ధికి నిరంతరము అహర్నిశలు పాటుపడుతూ నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి కోటకు కృషి చేస్తామని, సౌకర్యాలు మెరుగు పరుస్తూ ముందుకు తీసుకుపోతామని, అవినీతి జరగకుండా చూసుకుంటామని అని అన్నారు.





నూతన పాలకవర్గమును పలువురు నాయకులు శాలువాలతో సత్కరించి అభినందించారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, మాజీ సర్పంచ్ నర్సక్క, దాసరి చిన్న రాజన్న, కార్యదర్శి మనోజ్, అక్కినపల్లి శంకర్ ,ఎస్సీ సెల్ అధ్యక్షులు దూదిగం గంగాధర్, నాయకులు వాల్గొట్ నరేష్, మద్దుల గంగారెడ్డి, రాజేందర్ ,నాయకులు మాజీ ఉపసర్పంచ్ బెల్లాల రమేష్, మాజీ ఉపసర్పంచ్ బట్టు శేఖర్ లు తదితరులు పాల్గొన్నారు.
ఆలయ అర్చకులు శ్రీ ఓంకార్ శర్మ గారు,
సెక్రెటరీ శివ కేశవులు నూతన కమిటీకి శుభాశీస్సులు అందించారు.

# నూతనంగా ఎంపికైన ఆర్మీ జవాన్ కు సన్మానం.



**గజ్వేల్ ఏప్రిల్ 23,కరపత్రం ప్రతినిధి**
ఆజాద్ డిఫెన్స్ అకాడమీ గజ్వేల్ ఆధ్వర్యంలో ఎంపికైన వరుణ్ నీ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పురుషోత్తం రెడ్డి మంగళవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రాంతం నుండి పెద్ద ఎత్తున ఆర్మీ రంగంలోకి యువత ని ప్రోత్సహించి ఆర్మీలో జాయిన్ అయ్యేటట్లు చూడాలని ఆజాద్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ (రిటైర్ ఆర్మీ )నీల చంద్రం కు సూచించారు.అనంతరం వరుణ్ మాట్లాడుతూ
మా బాబాయ్ మంగిడిపల్లి స్వామి పోలీస్ కానిస్టేబుల్ నీ ఆదర్శంగా తీసుకుని గజ్వేల్ అదే డిఫెన్స్ అకాడమీలో కోచింగ్ తీసుకుని ఆర్మీ జవాన్ సెలెక్ట్ అయి ఈరోజు ట్రైనింగ్ వెళు తున్ననందుకు సంతోషంగా ఉందన్నారు
ఈ కార్యక్రమంలో తోగుట సీఐ లతీఫ్ పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ వెతికి అప్పగించిన పోలీస్

**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన బోడ కుల్దీప్ ఎప్రిల్ 06 రోజున తన ఫోను ఎక్కడో పడిపోయినదని, తేదీ 7 వ తేదీన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు ఇవ్వగా, ఇబ్రహీంపట్నం పోలీసులు వెంటనే క్రైమ్ ప్రోర్టల్ లో వివరాలను నమోదు చేయగా ఆ బాధితుడు పోగొట్టుకున్న ఫోన్ ను బుధవారం ట్రేస్ అవుట్ చేసి పోలీసులు బాదితుడికి అప్పగించారు. ఎవరైనా వారి ఫోన్ పోగొట్టుకున్నా లేదా దొంగతనానికి గురి అయినా ఫోన్ వివరాలను క్రైమ్ పోర్టల్ లో నమోదు చేస్తే తిరిగి ఆ మొబైల్ ఫోన్ ను పొందే అవకాశం ఉంటుంది. ఈ సాంకేతికతను అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఇలా చాలామంది తమ వస్తువులు పోయి బాధపడుతుంటారని, ఎవరికైనా మొబైల్ ఫోన్లు లేదా ఇతర విలువైన వస్తువులు దొరికితే వాటిని సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించాలని ఇబ్రహీంపట్నం ఏఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.



ఫోన్ పోగొట్టుకున్న బాధితునికి ఫోన్ అప్పగిస్తున్న ఏఎస్ఐ ఆంజనేయులు

# రోడ్లపై ధాన్యాన్ని పోసి ఇతరుల మరణానికి కారణం కావొద్దు

**– సాధ్యమైనంత వరకు రోడ్లపై ధాన్యాన్ని పోయవద్దు**
**– రోడ్డు ప్రమాదాల నివారణ గురించి రోడ్లపై ధాన్యాన్ని పోయవద్దు**
**– తొగుట సిఐ లతీఫ్**



**తొగుట ఏప్రిల్ 23, కరపత్రం ప్రతినిధి**
రోడ్లపై ధాన్యాన్ని పోసి ఇతరుల మరణానికి కారణం కావొద్దు తొగుట సిఐ లతీఫ్ మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు, మోటార్ సైకిల్ వాహనదారులు రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదం జరిగి చనిపోవుచున్నారు. కొంతమంది గాయాలపాలు అవుతున్నారు, బావి దగ్గర ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలి, నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దు, రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు తగిలి చనిపోవడం జరుగుతుంది.
రోడ్లపై ధాన్యం పోయవద్దని సూచించారు.

# పీఎస్ఆర్ ఆంజనేయులు రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు!

**– మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులుకు 14 రోజుల రిమాండ్.**

**ముంబై. క్రరపత్రం ప్రతినిధి**
ముంబై నటి జత్వాని, ఆమె తల్లిదండ్రుల అరెస్ట్ పథకం ప్రకారమేనని రిమాండ్ రిపోర్ట్ లో,ఆంజనేయులు, కాంతి రాణా , విశాల్ గున్నీల కాల్ డేటా కీలక ఆధారంగా కుక్కల విద్యాసాగర్ ఫిర్యాదు నకిలీదని,మధ్యవర్తుల 164 స్టేట్‌మెంట్ విశాల్ గున్నీని సీఎంఓకి పిలిపించి ఒత్తిడి తెచ్చారని ఆరోపణలు ఉన్నయి ముంబై నటి జత్వాని, ఆమె తల్లిదండ్రుల అక్రమ అరెస్ట్ కేసులో అరెస్టయిన మాజీ ఏపీ ఇంటెలిజెన్స్ చీఫ్, ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులుకు న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ కేసుకు సంబంధించి సీఐడీ అధికారులు




కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో పలు కీలకమైన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. జత్వాని అరెస్ట్ వ్యవహారం పూర్తిగా ముందస్తు ప్రణాళికతో, పథకం ప్రకారమే జరిగిందని రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నట్లు సమాచారం. రిమాండ్ రిపోర్టు ప్రకారం, ముంబై నటి జత్వాని, ఆమె తల్లిదండ్రులను అరెస్ట్ చేయడం వెనుక పీఎస్ఆర్ ఆంజనేయులు ఆదేశాలు ఉన్నాయని సీఐడీ ఆరోపిస్తోంది. ఈ అరెస్టులు ఒక పక్కా ప్రణాళికతో జరిగాయని నివేదికలో పేర్కొన్నారు. దీనికి ఆధారంగా 2024 జనవరి నుంచి ఫిబ్రవరి 3వ తేదీ మధ్య అప్పటి ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు, అప్పటి విజయవాడ సీపీ కాంతి రాణా తాతా, అప్పటి డీసీపీ విశాల్ గున్నీల మధ్య జరిగిన ఫోన్ సంభాషణల కాల్ డేటా రికార్డులను (సీడీఆర్) సేకరించినట్లు సీఐడీ తెలిపింది. అంతేకాకుండా, జత్వాని నివాసం ఉండే ప్రాంతంలోని ముంబై పోలీసు అధికారులతో ఆంజనేయులు మాట్లాడిన కాల్ డేటాను కూడా స్వాధీనం చేసుకున్నట్లు రిపోర్టులో పేర్కొన్నారు. ఈ కాల్ డేటాను విశ్లేషించినప్పుడు, అరెస్ట్ ముందస్తు ప్రణాళికతో జరిగిందని స్పష్టమవుతోందని సీఐడీ తెలిపింది. జత్వానిపై కుక్కల విద్యాసాగర్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు కూడా నకిలీదని రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నట్లు తెలుస్తోంది

# పద్మశాలి బిడ్డ కు ఉత్తమ ర్యాంకు సాధించిన మార్గం హరిప్రియ

**మహబూబాబాద్ జిల్లా కరపత్రం ప్రతినిధి**
ఇంటర్ పరీక్షల ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లా కు చెందిన మార్గం శ్రీనివాస్ ఉమారాణి గారి ప్రథమ పుత్రిక హైదరాబాద్ డి ఆర్ జూనియర్ కాలేజ్ ప్రభంజనం సృష్టించారు. ఉత్తమ ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాలతో రాష్ట్రంలోనే మెరుగైన స్థానంలో నిలిచారు. ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి మార్గం హరిప్రియ 468/470 (ఎం.పి.సి) ఉత్తమ ఫలితాము సాధించిన సందర్భంగా అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలియజేసిన జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా,తెలంగాణ సైజ్ కాంట్రాక్టర్స్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ మెతుకు ఉప్పలయ్య , విజయలక్ష్మి సాయికిరణ్, కట్ట సౌమ్య సాయిచరణ్ మరియు పలువురు అభినందనలు తెలియజేశారు..



# ఇక పాకిస్థాన్ ఖేల్ ఖతం..

**– సంచలన నిర్ణయం దిశగా ప్రధాని మోదీ.. అదే కానీ జరిగితే..!!**

**న్యూ ఢిల్లీ కరపత్రం ప్రతినిధి**
జమ్ముకశ్మీర్ అనంత్ నాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రమూకలు జరిపిన ఘాతుకానికి దేశం ఉలిక్కి పడింది. పహల్గాంలోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు జరిపిన మారణహోమానికి అభం శుభం తెలియని 28 మంది పర్యాటకులు మృతి చెందారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు విదేశీయులు ఉన్నారు. సైనిక దుస్తుల్లో వచ్చిన టెర్రరిస్టులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. కాల్పుల శబ్దం విన్న భద్రతా బలగాలు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ఉగ్రమూకల కోసం వేట మొదలు పెట్టాయి. ఈ ఘటనపై ప్రపంచ దేశాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ ఈ ఘటనను పిరికిపంద చర్యగా అభివర్ణించారు. అటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ ఘటనను అత్యంత హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇప్పటికే పహల్గాం చేరుకున్న భారత హోం మంత్రి అమిత్ షా.. మృతదేహాలకు నివాళి అర్పించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపి ఓదార్చారు. అయితే ఉగ్రమూకలు జరిపిన ఈ దాడిపై ప్రధాని మోదీ ఏం నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు దేశ వ్యాప్తంగా ఉత్కంఠంగా మారింది. అతి త్వరలోనే ప్రధాని మోదీ సంచలన నిర్ణయం తీసుకుంటారని భద్రతా బలగాలతోపాటు దేశ ప్రజలు భావిస్తున్నారు. గతంలో 2016లో భారత సైనిక స్థావరంపై ఉగ్రమూకలు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో 19 మంది సైనికులు మరణించారు. ఆ ఘటనకు ప్రతీకారంగా ప్రధాని మోదీ పాకిస్థాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై సర్జికల్ స్ట్రైక్ ప్రకటించారు. “ఉరి సర్జికల్ స్ట్రైక్” 2016లో పాక్ ఆక్రమిత కశ్మీర్ లో భారత సైన్యం చేసిన ఒక సైనిక చర్య. ఇది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుంది. 2016 సెప్టెంబర్ లో ఉరిలో భారత సైనిక శిబిరంపై ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా ఈ దాడి జరిగింది. మళ్లీ అలాంటి సర్జికల్ స్ట్రైక్ కు ప్రధాని మోదీ నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది.




# పహల్గాం సమీపంలో నంబర్ ప్లేట్ లేని బైక్ గుర్తింపు

**జమ్మూ కశ్మీర్ ఏప్రిల్ 23, కరపత్రం ప్రతినిధి**
పహల్గాం సమీపంలో నంబర్ ప్లేట్ లేని బైక్ గుర్తింపు జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం సమీపంలో ఉగ్రవాదులు కాల్పులు జరిపి అనేక మంది టూరిస్టుల ప్రాణాలు తీసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఘటనాస్థలానికి సమీపంలో నంబర్ ప్లేట్ లేని బైక్‌ను గుర్తించారు. కాల్పులు జరపడానికి ముందు ఉగ్రవాదులు ఈ బైక్ పైనే వచ్చినట్లు పోలీసులు భావిస్తున్నారు. దీంతో ఆ దిశగా దర్యాప్తు ముమ్మరం చేశారు.



## ఆర్టికల్ 370 రద్దు తర్వాత ఏర్పడిందే టీఆర్ఎఫ్

**– పహల్గామ్ ఉగ్రదాడి చేసి పర్యాటకులను పొట్టనబెట్టుకున్న ‘ద రెసిస్టెన్స్ ఫ్రంట్(టీఆర్ఎఫ్)’..**



**న్యూ ఢిల్లీ కరపత్రం ప్రతినిధి**
కశ్మీర్కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత ఏర్పాటైంది. తొలుత ఆన్లైన్లో ఉగ్ర కార్యకలాపాలను నిర్వహించేది. అనంతరం లష్కరే తోయిబా వంటి ఉగ్రసంస్థల సభ్యులను తీసుకుని భౌతికగ్రూపుగా ఏర్పడింది. దీని వెనుక పాకిస్థాన్ ఉందని సమాచారం. పాకిస్థాన్కు చెందిన ఐఎస్ఐనే టీఆర్ఎఫ్ను సృష్టించిందని నిఘా వర్గాలు చెబుతున్నాయి.

# ఎమ్మెల్యే పదవి అడ్డుపెట్టుకుని అరాచకాలకు పాల్పడుతున్న కౌశిక్ రెడ్డి..ప్రణవ్.

**హుజురాబాద్ ఏప్రిల్ 23 కరపత్రం ప్రతినిధి**

- రావణసురిడి లాంటి కౌశిక్ రెడ్డిని రాముడి పేరు పెట్టుకున్న కేటిఆర్ ప్రోత్సహిస్తున్నారా?..
- ఎమ్మెల్యే పదవిని అడ్డుపెట్టుకుని గ్రానైట్ వ్యాపారిని బెదిరించిన కౌశిక్ రెడ్డి.
- ఇప్పటికే పెద్ద మొత్తంలో సదరు వ్యాపారి దగ్గర మొదటి విడత డబ్బులు ఇచ్చినట్లు మహిళ ఫిర్యాదు.
- హుజురాబాద్ లో పెరిగిన కౌశిక్ రెడ్డి అరాచకాలు.
- వ్యాపారి డబ్బులు విషయంలో కౌశిక్ రెడ్డి పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ప్రణవ్.




ప్రజల చేత,ప్రజల కొరకు ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు సభ్య సమాజంలో ప్రజలకు అవసరమయ్యే పనులు చేయాలి కానీ పదవిని అడ్డుపెట్టుకొని వ్యాపారస్తులను,ఇతర వర్గాలను బెదిరించి డబ్బులు వసూలు చేయడం సరైన పద్ధతి కాదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ అన్నారు.బుధవారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కమలాపూర్ మండలం వంగపల్లి-గుండేడ్ గ్రామ సరిహద్దులో ఉన్నటువంటి గ్రానైట్ వ్యాపారి కట్టా మనోజ్ రెడ్డి దగ్గర హుజురాబాద్ ఎమ్మెల్యే డబ్బులు వసూలు చేశాడని సాక్షాత్తు వాళ్ళ భార్య రమాదేవి సుబేదారి పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వడం,అదీ ఒక ఎమ్మెల్యే స్థాయిలో ప్రతినిధిపై మహిళ దరఖాస్తు ఇవ్వడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని,కౌశిక్ రెడ్డి చర్యలవల్ల ఇప్పటికే హుజురాబాద్ పరువు దిగజారుతుందని ఇలాంటి చర్యల ద్వారా మరింత దిగజార్చుతున్నాడని వారు అన్నారు.గతంలో కూడా అనేకమందిని బెదిరించి ఇబ్బందులకు గురిచేసాడని ఇలాంటి ఎమ్మెల్యేలు ఎందుకు గెలిపించుకున్నామని హుజురాబాద్ ప్రజలు అంతర్మదనంలో పడ్డారని అన్నారు.హైదరాబాద్ లో నీతి మాటలు చెప్పే కేటిఆర్ మీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేస్తున్న అరాచకాలపై మీ వైఖరేంటో తెలియజేయాలని,ఇప్పటికిప్పుడు ఎమ్మెల్యే ఎలక్షన్ జరిపితే కౌశిక్ రెడ్డికి డిపాజిట్ కూడా రాదని అన్నారు.10 మంది ఎమ్మెల్యేల విషయంలో ఉప ఎన్నికలు వస్తాయని కేటిఆర్ పదే,పదే చెప్పడం కాదనీ కౌశిక్ రెడ్డి రాజీనామా చేస్తే ఆరు నెలల్లో ఉప ఎన్నికలు వస్తాయని,అప్పుడు మీరో,మేమో ప్రజాక్షేత్రంలో తేల్చుకుందామని ప్రణవ్ అన్నారు.కౌశిక్ రెడ్డి అరాచకాలు ఇంకెన్ని బయటపడతాయో అని ప్రజలు చర్చింటుకుంటున్నారని, కౌశిక్ రెడ్డి భాదితులు ఎవరైనా ఉంటే ముందుకు రావాలని అన్నారు.ఎమ్మెల్సీగా హుజురాబాద్ కు ఏం నిధులు తీసుకొచ్చావని అడిగితే ఇప్పటివరకు సమాధానం లేదని,ఉప ఎన్నికల సమయంలో ఎలాంటి పనులు చేశారో అందరికీ తెలిసిందే అని,ఎమ్మెల్సీగా,ఎమ్మెల్యేగా కౌశిక్ రెడ్డి విఫలమయ్యాడని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి,కమలాపూర్ మార్కెట్ చైర్మెన్ ఝాన్సీ-రవీందర్,హుజురాబాద్ మార్కెట్ చైర్మెన్ రాజేశ్వరి-స్వామి రెడ్డి,హుజురాబాద్ పట్టణ,మండల అధ్యక్షులు తిరుపతి, కిరణ్,హనుమాన్ దేవాలయ చైర్మెన్ శంకర్,హుజురాబాద్ మండల,పట్టణ మహిళా అధ్యక్షురాలు పుష్పలత,రాధ,నాగమణి,వంశీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఉగ్రదాడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి..జమ్మూ కాశ్మీర్ లోని పాహెల్గాం ఉగ్రదాడిలో మరణించిన 26 మంది కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్.దేశంలో ఉగ్రవాదాన్ని అణిచివేయాలని,పార్టీలకతీతంగా ఒక్కటిగా పోరాడి ఉగ్రవాద సంస్థల నివారణకు కృషి చేయాలని కోరారు.ఉగ్రదాడుల విషయంలో కేంద్రం కఠినంగా ఉండాలని,ఇలాంటివి జరగకుండా మరిన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.

# కబ్జాకు గురైన స్మశాన వాటిక దారి పై చర్యలు తీసుకోవాలి

- స్మశాన వాటికకు దారి ఏర్పాటు చేయకపోతే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం

**జమ్మికుంట ఏప్రిల్ 23 కరపత్రం ప్రతినిధి**






జమ్మికుంట పట్టణంలోని ఎంపీఆర్ గార్డెన్ పక్కన సర్వే నెంబర్ 793/%ూ/2, 793/B లలో ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన స్మశాన వాటికకు ఉన్నదారిని కబ్జా చేసి గోడ నిర్మాణం చేశారు. గతంలో దీనిపై రెవెన్యూ అధికారులు అక్కడ బోర్డును ఏర్పాటు చేసి తొమ్మిది ఫీట్ల దారి స్మశాన వాటికకు ఉంచాలని చెప్పినప్పటికీ రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డును సైతం తొలగించి స్మశాన వాటిక దారిని కబ్జా చేసి గోడ నిర్మాణం చేశారు. దీనిపై హుజురాబాద్ ఆర్డిఓ జమ్మికుంట తాహసిల్దార్ ఫిర్యాదు చేయగా బుధవారం తాహసిల్దార్ స్మశాన వాటిక దారి కి సంబంధించి ఎంపీఆర్ గార్డెన్ ఓనర్ ప్రకాష్ రెడ్డిని పిలిచి ఇది స్మశాన వాటిక దారిని ఎందుకు కబ్జా చేశారు అని అడిగారు ఈ బోర్డును ఎవరు తొలగించారని అడిగితే సమాధానం లేదు దీనిపై చర్యలు తీసుకొని స్మశాన వాటికకు దారి ఏర్పాటు చేయకపోయినట్లయితే ఆమరణ నిరాహార దీక్షకు చేయడానికి వెనుకాడను అని తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్ బాబు ఆర్ఐ శంకర్ సర్వేయర్ మనోజ్ తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానంతో పాటు వాటర్ బాటిల్స్, టెట్రా ప్యాకెట్స్ పంపిణీ

- దాతల సహకారంతో పేదలకు అన్నదానం

**వేములవాడ ఏప్రిల్ 23 కరపత్రం ప్రతినిధి**







మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1461 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున లక్ష్మీగణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద ఉన్న పేదలకు అన్నార్తులకు అన్నదానంతో పాటు కైలాష్ వ్యాస్ అందించిన వాటర్ బాటిల్స్, టెట్రా ప్యాకెట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా పెళ్లిరోజు సందర్భంగా ముత్యాల ప్రభాకర్ సునీత దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహలత వెంకటేశ్వర రావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని లేదా ట్రస్టు ఫోన్. నం.92469 39388 ద్వారా సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, వొడ్యాల వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్, వ్యాస్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# తీవ్ర కాలేయ జబ్బున్న సింగరేణి కార్మికులకు సగం జీతంతో ప్రత్యేక సెలవు

- ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి యాజమాన్యం
- గతంలో ఉన్న ఏడు వ్యాధులకు అదనంగా కాలేయ వ్యాధి చేరిక



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

తీవ్ర కాలేయ వ్యాధి (లివర్ సిరోసిస్) బారిన పడిన సింగరేణి కార్మికులకు 50 శాతం వేతనంతో ప్రత్యేక సెలవు మంజూరు చేయనున్నట్లు సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ఈ వెసులుబాటును ఏడు తీవ్ర వ్యాధులకు మాత్రమే వర్తింప చేస్తున్నారు. గుండె జబ్బు, క్షయ, క్యాన్సర్, కుష్టు, పక్షవాతం, మూత్ర కోశ వ్యాధులు, ఎయిడ్స్, మెదడు వ్యాధులుకు ఈ స్పెషల్ లీవ్ ఇస్తున్నారు. కాగా ఇటీవల కోల్ ఇండియా స్థాయిలో జరిగిన ఎన్సీడబ్ల్యూఏ 11వ వేతన ఒప్పందంలో లివర్ సిరోసిస్ (తీవ్ర కాలేయ వ్యాధి) బాధితులకు కూడా స్పెషల్ లీవ్ వర్తింపచేయాలని నిర్ణయించడంతో సింగరేణి యాజమాన్యం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. తీవ్ర కాలేయ వ్యాధికి గురైన కార్మికునికి స్పెషల్ లీవు మంజూరు చేయవచ్చని, వ్యాధి నయమై, విధులకు ఫిట్ అయ్యేంతవరకు అతనికి 50 శాతం వేతన మొత్తం (బేసిక్ పే, వీడిఏ, ఎస్డిఏ లో 50 శాతం) చెల్లించవచ్చని సర్క్యులర్ లో పేర్కొన్నారు.
సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ ఆదేశం మేరకు జీఎం పర్సనల్ (ఐ.ఆర్ &పియం) ఏప్రిల్ 23న ఈ సర్క్యులర్ ను జారీ చేశారు.

# చల్లూరు బడికి 25 వేల రూపాయల విలువగల సౌండ్ సిస్టం అందించిన పూర్వపు విద్యార్థులు.

**వీణవంక ఏప్రిల్ 23 కరపత్రం ప్రతినిధి**







కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం, చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న పూర్వపు విద్యార్థులు 1995 - 1996 బ్యాచ్ గత 13 తారీకు ఆదివారం రోజున పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమారాచారి పాఠశాలలో ఏదైనా కార్యక్రమం చేయాలనుకున్నప్పుడు సౌండ్ సిస్టం లేక పిల్లలు ఇబ్బంది పడుతున్నారని ఈ బ్యాచ్ వారికి తెలియజేయగా తక్షణమే స్పందించిన 1995 -1996 పూర్వ విద్యార్థులు 25వేల రూపాయల విలువగల సౌండ్ సిస్టం ఈరోజు పాఠశాల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా అందజేసినారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మేము అడగగానే మాకు మా పాఠశాలకు సౌండ్ సిస్టం అందించిన పూర్వపు విద్యార్థులందరికీ ధన్యవాదాలు తెలియజేసినారు.పూర్వపు విద్యార్థి అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ చక్కగా చదువుకొని విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచనలు చేసినారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమారాచారి ఉపాధ్యాయ బృందం అమ్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్ మరియు1995-1996 బ్యాచ్ పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి మహిళా కళాశాల స్వర్ణోత్సవ లోగోను ఆవిష్కరించిన సీఎండీ ఎన్.బలరామ్

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**




సింగరేణి సంస్థ కొత్తగూడెంలో తొలి మహిళా కళాశాలను ప్రారంభించి ఈ ఏడాదితో 50 ఏళ్లు పూర్తికావస్తున్న సందర్భంగా సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ రూపొందించిన గోల్డెన్ జూబ్లీ లోగోను సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ బుధవారం హైదరాబాద్ నుండి వర్చువల్ గా ఆవిష్కరించారు. మహిళా విద్యకు అంకితమై ఐదు దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఈ కళాశాల మరింతగా వృద్ధి చెందాలని, రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ కళాశాలగా ఎదగాలని ఛైర్మన్ ఎన్.బలరామ్ తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్వీ సూర్యనారాయణ, డైరెక్టర్ (పి.పి, పా) కె.వెంకటేశ్వర్లు, సి.పి.పి. ఎ.మనోహర్ కొత్తగూడెం నుండి సింగరేణి విద్యాసంస్థల కార్యదర్శి గుండా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.1975వ సంవత్సరంలో సింగరేణి సంస్థ మహిళా విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ పూర్తి మారుమూల, గిరిజన ప్రాంతమైన కొత్తగూడెంలో సింగరేణి మహిళా కళాశాలను ప్రారంభించడం జరిగింది. ఈ కళాశాలలో సింగరేణి కార్మికుల అధికారుల పిల్లలే కాక సమీప పట్టణాల గ్రామాలకు చెందిన వారు కూడా ఈ కళాశాలలో చదివిన అనేకమంది డాక్టర్లుగా, ప్రొఫెసర్లుగా, ఉద్యోగులుగా స్థిరపడ్డారు.నాటినుండి ఈ కళాశాల అంచెలంచెలుగా ఎదుగుతూ డిగ్రీ కళాశాలగా, పీజీ కళాశాలగా కూడా ఎదిగింది.తొలుత ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న ఈ కళాశాల ఇప్పుడు కాకతీయ యూనివర్సిటీకి అనుబంధ కళాశాలగా ఉంది. సుమారు 2000 మంది ఈ కళాశాలలో చదువుతున్నారు. హాస్టల్ వసతి, క్రీడా మైదానాలు, మంచి ప్రయోగశాలలు, ఆడిటోరియం వంటి అత్యుత్తమ సౌకర్యాలు ఇక్కడ ఉన్నాయి. ఈ కళాశాల కాకతీయ యూనివర్సిటీ స్థాయిలో చదువులోనూ, క్రీడల్లోనూ అగ్రస్థానంలో నిలుస్తూ వస్తోంది. గోల్డెన్ జూబ్లీ సంవత్సరం సందర్భంగా ఏడాది పొడుగునా పలు రకాల కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# పొనగంటి రవీందర్ పెళ్లిరోజు సందర్భంగా మిత్రబృందం అన్నదాన కార్యక్రమం

**జమ్మికుంట ఏప్రిల్ 23 కరపత్రం ప్రతినిధి**





కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని బిజెపి సీనియర్ నాయకులు పొనగంటి రవీందర్ (పి జె ఆర్ ) దంపతుల పెళ్లిరోజు సందర్భంగా జమ్మికుంట విశ్వేశ్వర ఆలయం బొమ్మల గుడిలో మిత్ర బృందం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది వారు మరెన్నో పెళ్లిరోజులు చేసుకోవాలని ఆ శివుడిని కోరుకుంటూ నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆకుల రాజేందర్, ఉడుగుల మహేందర్, ఆకుల పోశయ్య, బొజ్జ శరత్ కుమార్, సంద మహేందర్, సిరియాల విజయ్, సిరిపురం రమేష్, పొన్నగంటి రాజు, సూర రమేష్, పెరుమళ్ల రమేష్ , పచ్చిమట్ల భాను, ఇటుకల గణేష్, అనేకమంది మిత్రులు పాల్గొన్నారు.